
# ప్రజల భాగస్వామ్యంతోనే ప్రజారోగ్యం

(డీఎస్‌సీ ప్రత్యేకం - అర్థశాస్త్రం)



### ప్రజారోగ్యం - ప్రభుత్వం

- దేశంలో పెద్దసంఖ్యలో డాక్టర్లు ఉన్నారు. అధిక సంఖ్యలో ఆస్పత్రులు, చికిత్సా కేంద్రాలున్నాయి. ప్రజారోగ్యాన్ని నడిపే విజ్ఞానం అనుభవం ఉన్నాయి.
- లక్షకు పైగా గ్రామాల్లో కోట్లాది ప్రజల కోసం ప్రభుత్వం చికిత్సా కేంద్రాలు, ఆస్పత్రులు నిర్వహిస్తుంది.
- భారతదేశం ఔషధాల తయారీలో నాలుగో అతి పెద్ద దేశం. ఎగుమతుల్లో కూడా ముందు ఉంది.
- ప్రపంచం మొత్తంలో భారతదేశంలోనే అధికంగా వైద్య కళాశాలలున్నాయి. ప్రతి సంవత్సరం 15,000 మంది వైద్యులు అర్హత పొందుతున్నారు.
- దేశంలో ఆస్పత్రుల సంఖ్య పెరుగుతూ ఉన్నాయి.
- 1950లో ఆస్పత్రుల సంఖ్య – 2,717
- 1991లో ఆస్పత్రుల సంఖ్య – 11,174
- 2000లో ఆస్పత్రుల సంఖ్య – 18,218

### ఆరోగ్యసేవలు

- ఆరోగ్యసేవలు రెండు రకాలు

1. ప్రజారోగ్య సేవలు
2. ప్రైవేటు ఆరోగ్యసేవలు

- ప్రజారోగ్య సేవలు ఉచితంగా లభిస్తాయి, కానీ చాలా ఆలస్యంగా జరుగుతాయి.
- ప్రైవేటు ఆరోగ్యసేవలు చాలా ఖరీదైనవి, కానీ చాలా వేగంగా అందిస్తారు.

### ఎ. ప్రజారోగ్య సేవలు

1. **ఆశ** (ASHA - Accredated Social Health Activist) – గ్రామస్థాయిలో ఒక కార్యకర్త ఉంటారు. వీరు ప్రజలకు వైద్య సదుపాయాలు అందించడంలో సహాయం చేస్తారు.
2. **అంగన్‌వాడీ కేంద్రం** – గ్రామంలో జనాభాను అనుసరించి ఏర్పాటు చేస్తారు. చిన్న పిల్లలకు పోషకాహారం, టీకాలు, అందిస్తారు. పిల్లల బరువును తూస్తూ వయసుకు తగిన విధంగా పెరుగుతున్నారో లేదో గమనిస్తారు.
3. **ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం** – ప్రతి 5,000 జనాభాకు ఒకటి ఏర్పాటు చేస్తారు. గ్రామీణ ప్రాంతంలో ఒకటి లేదా అంతకంటే ఆవాసాలున్న చోట దీన్ని ఏర్పాటు చేస్తారు. ఇవి ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల (పీహెచ్‌సీ) ఆధీనంలో పనిచేస్తాయి. ఈ కేంద్రంలో ఆరోగ్య సహాయకులు (మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్‌లు) స్త్రీ/పురుషులు ఉంటారు. వీరు సాధారణ రోగాలు, చిన్న పిల్లలకు టీకాలు, గర్భవతుల సంరక్షణ, విరేచనాలు, మలేరియా వంటివి నివారించడంలో శిక్షణ పొంది ఉంటారు.
4. **ప్రాథమిక ఆరోగ్య కేంద్రం** – 30,000 జనాభా పరిధిలో ఇవి మండల స్థాయిలో ఉంటాయి. సుమారు 5 ఉపకేంద్ర, ఉపప్రాంతాల పరిధిలో ఉంటాయి. ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాలను పర్యవేక్షణ చేస్తారు.
5. **ప్రజా ఆరోగ్య కేంద్రం** – ప్రతి 4–5 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు ఒక ప్రజా ఆరోగ్య కేంద్రం ఉంటుంది. ఇది 30 పడకల ఆస్పత్రి, ఇక్కడ ప్రత్యేక వైద్య నిపుణులుంటారు. ఇక్కడ కొన్ని ఆపరేషన్లు కూడా చేస్తారు.
6. **ప్రాంతీయ ఆస్పత్రి** – డివిజన్ స్థాయిలో ఏర్పాటు చేస్తారు. ఇది 100 పడకల ఆస్పత్రి.
7. **జిల్లా ఆస్పత్రి** – జిల్లా స్థాయిలో జిల్లా ఆస్పత్రి ఉంటుంది. ఇక్కడ అన్ని రకాల ఆరోగ్య సేవలు అందుబాటులో ఉంటాయి.

- ప్రజారోగ్య వ్యవస్థ ముఖ్య ఉద్దేశాల్లో ఒకటి పేదలు కూడా తక్కువ ఖర్చు లేదా ఉచితంగా నాణ్యమైన వైద్య సేవలు పొందడం.
- క్షయ, మలేరియా, కామెర్లు, కలరా, విరేచనాలు, చికున్‌గున్యా వంటి వ్యాధులను, వాటి వ్యాప్తిని నివారించడం ప్రజారోగ్య వ్యవస్థ మరో ముఖ్య లక్ష్యం.
- ప్రజల భాగస్వామ్యంతోనే దీన్ని నిర్వహించాలి. లేకపోతే విజయవంతం కాదు.

### బి. ప్రైవేటు ఆరోగ్య సేవలు

- గ్రామీణ ప్రాంతాల్లో ప్రైవేటు వైద్యసేవలు అందించడానికి నమోదు చేయించుకున్న వైద్య సేవలు, నాటువైద్యులు ఉన్నారు.
- ప్రైవేటు ఆరోగ్య సేవలు ప్రభుత్వానికి చెందినవి కావు. ప్రభుత్వ నియంత్రణలో ఉండవు. ప్రతి సేవకు డబ్బు చెల్లించాలి.
- ప్రైవేటు వైద్యాలయాలు లాభాల కోసం నడుపుతారు. కాబట్టి ప్రతిదానికి అవసరం లేకపోయినా పరీక్షలు, మందులకు పెద్ద మొత్తంలో డబ్బు వసూలు చేస్తారు.

### ఆరోగ్య బీమా

- కుటుంబంలో ఏ ఒక్కరు అనారోగ్యం పాలైనా పేదలు ఆందోళనకు గురవుతారు. ఇటువంటి పరిస్థితి మళ్లీ ఎదురవుతుంది. తాగునీరు, సరైన గృహవసతి, శుభ్రమైన పరిసరాలు వంటి మౌలిక సదుపాయాలు పేదలకు అందుబాటులో లేని కారణంగా రోగాల బారిన పడే అవకాశాలు ఎక్కువ.
- కుటుంబాలు తినవలసినంత తినలేకపోవడం వల్ల పోషకాహార లోపానికి గురవుతున్నారు. రోగాలకు అయ్యే ఖర్చు వల్ల వారి పరిస్థితి మరింత దిగజారుతుంది. ఉన్న ఆస్తులను అమ్ముకోవలసిన పరిస్థితి వస్తుంది.
- జబ్బు పడిన వ్యక్తిని ఆస్పత్రికి తీసుకెళ్లడం అంటే ఆ రోజుకి మరో వ్యక్తి కూలి కోల్పోవడమే అవుతుంది. ఆస్పత్రిలో చేర్పించాల్సి వస్తే ఎన్నో రోజుల కూలి నష్టపోతారు.
- దీర్ఘకాల వ్యాధులతో బాధపడే ప్రజలకు వైద్యం ఖర్చుతో కూడుకొని ఉంటుంది. ఈ ఆరోగ్య బీమాతో ఉచిత వైద్యసేవలు పొందవచ్చు.
- ప్రస్తుతం ప్రభుత్వం, ప్రైవేటు బీమా సంస్థలు జారీచేసిన అనేక బీమా సదుపాయాలు మార్కెట్‌లో అందుబాటులో ఉన్నాయి.

### వైద్యసేవలు, సమానత్వం

- దేశంలో ప్రైవేటు సేవలు విస్తరిస్తుండగా ప్రజా సేవలు విస్తరించడం లేదు.
- ప్రైవేటు సేవలు ప్రధానంగా పట్టణ ప్రాంతంలోనే కేంద్రీకృతమై ఉన్నాయి.
- ప్రస్తుతం ప్రజాసేవలో 108, 104 సేవల వల్ల కొంత పరిస్థితి మెరుగుపడింది.

### ప్రజాసేవలో 108, 104ల స్థానం

**104** – ఇది ఒక సంచార ఆస్పత్రి. ఒక వాహనంలో ఆరోగ్య సిబ్బంది మందులతో సహా ప్రతి నెలా గ్రామానికి వెళ్తారు. ఆ గ్రామంలో ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేస్తారు.

**108** – ఇది అంబులెన్స్ వాహన సేవలు అందిస్తుంది. అత్యవసర సమయాల్లో ఫోన్ చేయగానే చేరుకొని ప్రథమచికిత్స అందిస్తారు. బాధిత రోగులను తదుపరి వైద్యసేవల నిమిత్తం దగ్గరలోని ఆస్పత్రికి చేరుస్తుంది.

- దేశ జనాభాలో 20 శాతం మంది మాత్రమే జబ్బుపడినప్పుడు అవసరమైన మందులు కొనగలిగే స్థితిలో ఉన్నారు.
- ఏదైనా జబ్బు లేదా గాయం కారణంగా ఆస్పత్రిలో చేరిన వారిలో 40 శాతం మంది వైద్యఖర్చులు భరించడానికి వారికున్న వాటిలో ఎంతో కొంత అమ్ముకోవాల్సిన పరిస్థితి, అప్పుచేసుకొనే పరిస్థితి వస్తుంది.

### మౌలిక ప్రజాసౌకర్యాలు

- జీవనానికి ఆరోగ్యానికి రక్షిత మంచినీరు కావాలి. నీటి ద్వారా అనేక రోగాలు విస్తరిస్తాయి. నీటి ద్వారా విస్తరించే విరేచనాలు, కలరా వంటి రోగాలు మనదేశంలో అధికం.
- మనదేశంలో ప్రతిరోజూ నీటి సంబంధిత వ్యాధుల వల్ల 1000 మంది చనిపోతున్నారు. వీరిలో చాలామంది 5 ఏళ్లలోపు వారు ఉన్నారు.
- రక్షిత మంచినీటితో పాటు పారిశుద్ధ్యం, విద్యుత్, ప్రజా రవాణా, పాఠశాలలు వంటి మౌలిక సదుపాయాలు, సమాజానికి అవసరం. వీటినే ప్రజాసదుపాయాలు అంటారు.
- ప్రజాసదుపాయాలు ఒకసారి కలిగిస్తే దాని ప్రయోజనాలు ఎంతోమంది పొందవచ్చు.

### ప్రభుత్వం పాత్ర

- ప్రజాసదుపాయాలు ప్రభుత్వమే చేపట్టాలి. ప్రజాసౌకర్యాలన్నీ ప్రజలందరికి అందుబాటులో ఉండేలా చూడటం ప్రభుత్వ కర్తవ్యాల్లో ఒకటి.
- ప్రైవేటు సంస్థలు లాభాల కోసం పనిచేస్తాయి. కాబట్టి ఇవి ప్రజాసదుపాయాలు కల్పనలో ఆసక్తి చూపవు.
- రాజ్యాంగం జీవించే హక్కు కల్పించింది. కాబట్టి అందరికీ సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే.
- సైనిక అవసరాలపై చేస్తున్న ఖర్చుతో పోలిస్తే ఆరోగ్యంపై చేస్తున్న ఖర్చు చాలా తక్కువ. వైద్య సదుపాయాల కోసం ప్రజలు సొంతంగా పెద్ద మొత్తంలో ఖర్చు చేయాల్సిన దేశాల్లో భారతదేశం ఒకటి. ప్రజలు తీర్చలేని అప్పుల్లో కూరుకుపోవడానికి వైద్య ఖర్చులు కూడా కారణం.

### కుటుంబ, ఆరోగ్య సంక్షేమ మంత్రిత్వ శాఖ కార్యక్రమాలు

1. ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వారు జాతీయ స్థాయిలో ఆసుపత్రుల్లోను, ఔషధశాలల్లోను, వైద్య విద్యలోను వ్యాధి నిరోధక కార్యక్రమాలు చేపడుతున్నారు.
2. ఆయుష్ శాఖ వారు స్థానిక వైద్యమైన హోమియోపతి, సిద్ధ, యునాని మొదలైన వాటిపై పరిశోధనలు చేస్తున్నారు.
3. ఆరోగ్యం–పరిశోధన శాఖవారు ఆరోగ్య సంబంధ ఔషధాలపై పరిశోధనలు చేస్తున్నారు.
4. ఎయిడ్స్ నియంత్రణ శాఖవారు ఎయిడ్స్, హెచ్ఐవీ నియంత్రణకు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

### చిన్న పిల్లలకు ఇచ్చే వ్యాధి నిరోధక టీకాల వివరాలు

- క్షయ వ్యాధికి బీసీజీ టీకా ఇస్తారు. ఇది ఎడమ చేతిపై వేస్తారు. దీనివల్ల ఒక మచ్చ చేతిపై పడుతుంది.
- ధనుర్వాతం, కోరింతదగ్గు, కంఠసర్పి వ్యాధికి డీపీటీ టీకా ఇస్తారు. నడుము కింది లేదా తొడమీద గాని వేస్తారు. 18నెలలకు బూస్టర్ డోస్ ఇస్తారు.
- పోలియో వ్యాధికి పోలియో చుక్కలు (OPV-Oral Polio Vaccine)ను నోటిలో వేస్తారు. దీన్ని ఒకటిన్నర, రెండున్నర, మూడున్నర నెలల వ్యవధిలో ఇస్తారు. 18 నెలలప్పుడు బూస్టర్ డోస్ ఇస్తారు.
- మీజిల్స్ (అమ్మవారు) వ్యాధికి మీజిల్స్ టీకా ఇస్తారు. తొమ్మిది నెలలప్పుడు తొడమీద వేస్తారు.
- కంటిచూపు వ్యాధికి విటమిన్–సి ద్రావణం ఇస్తారు. 9 నెలలప్పుడు 1 మి.లీ., విటమిన్–ఎ ద్రావణాన్ని నోటిలో వేస్తారు. 18 నెలలకి మరో డోస్ (2 డ్రాప్స్) ఇస్తారు.

### పౌష్టికాహార పరిస్థితి



- మనదేశంలో పోషకాహార స్థాయి చాలా తక్కువ, ఆందోళన కలిగించే రీతిలో ఉంది.
- అందరికి సరిపోయేంత ఆహార నిల్వలున్నా అందరికీ అందడం లేదు. కుటుంబానికి సరిపోయేంత ఆహారం కొనుగోలు చేసే స్థోమత చాలామందికి లేదు.
- ఆరోగ్యంగా ఉండటానికి రోజువారి పనులు చేయడానికి, రోగాల బారిన పడకుండా ఉండటానికి ప్రతిఒక్కరు శరీరంలో తగినంత కొవ్వు పదార్థాలుండాలి.
- పోషకాహార లోపం ఉన్నవారిలో, తగినంత ఆహారం తీసుకోలేని వారిలో, శారీరక శ్రమకు గురయ్యేవారి ఆహారంలో కొవ్వు పదార్థాలు తగినంత ఉండటం లేదు.
- ఇటువంటి వారికి ఆహారమివ్వాలి, మందులు కాదు. వీరికి రోగాలు వచ్చే అవకాశం ఎక్కువ.
- తినడానికి ఆహారం దొరుకుతుంది కానీ సరిపడేంత దొరకదు. దీన్నే కనబడని ఆకలి అంటారు.

**ఎస్ అండ్ ఎస్ పబ్లికేషన్స్ సౌజన్యంతో..**

### విద్య, ఉద్యోగ సమాచారం

#### ఆర్మీ పబ్లిక్ స్కూల్‌లో...

**గోల్కొండలోని ఆర్మీ పబ్లిక్ స్కూల్‌లో తాత్కాలిక ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 11
- పోస్టులు: పీజీటీ, టీజీటీ, పీఆర్‌టీ, పీఆర్‌టీ మ్యూజిక్
- దరఖాస్తు: వెబ్‌సైట్‌లో
- చివరితేదీ: మే 31
- వెబ్‌సైట్: www.apsgolkonda.edu.in

#### బీటెక్ (ఫైర్ ఇంజినీరింగ్)

**నాగపూర్‌లోని నేషనల్ ఫైర్ సర్వీస్ కాలేజీలో బీటెక్ ప్రవేశాల కోసం ప్రకటన విడుదలైంది.**

- కోర్సు: బీటెక్ (ఫైర్ ఇంజినీరింగ్)
- ఎంపిక: జేఈఈ సీఆర్ఎల్ ద్వారా
- అర్హతలు, దరఖాస్తు, చివరితేదీ తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- వెబ్‌సైట్: www.nfscnagpur.nic.in

#### అటామిక్ ఎనర్జీలో..

**డిపార్ట్‌మెంట్ ఆఫ్ అటామిక్ ఎనర్జీలో తాత్కాలిక ప్రాతిపదికన కల్పక్కంలోని జనరల్ సర్వీసెస్ ఆర్గనైజేషన్‌లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 20
- పోస్టులు: జనరల్ డ్యూటీ మెడికల్ ఆఫీసర్, నర్స్, ఫార్మసిస్ట్ తదితరాలు
- ఎంపిక: వాక్ ఇన్ ఇంటర్వ్యూ ద్వారా
- దరఖాస్తు: ఈ–మెయిల్ ద్వారా
- చివరితేదీ: మే 30
- వెబ్‌సైట్: www.igcar.gov.in

#### ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- డీఎస్సీ: అర్థశాస్త్రం, గ్రూప్స్: తెలంగాణ చరిత్ర కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# దత్తాత్రేయ రామచంద్ర కాప్రేకర్ ఏ సంఖ్యలను కనుగొన్నారు?

**డీఎస్‌సీ (టెట్/ఎస్‌జీటీ) మ్యాథమెటిక్స్**



**మే 23 తరువాయి**

**31. అగ్గిపెట్టెను పై నుంచి చూస్తే ఏ ఆకారం కనిపిస్తుంది?**
ఎ) వృత్తం బి) చతురస్రం
సి) దీర్ఘచతురస్రం డి) త్రిభుజం

**32. కింది వాటిలో సరైనవి?**
ఎ. పుస్తకం సమతల ఆకారం కలిగి ఉంటుంది
బి. బంతి వక్రతల ఆకారం కలిగి ఉంటుంది
సి. రెండు ముఖాలు కలిసే చోటు అంచు
డి. రెండు అంచులు కలిసే చోటు శీర్షం
ఎ) 1, 2, 3, 4 బి) 1, 2, 3
సి) 2, 3, 4 డి) 1, 3, 4

**33. జోకరు టోపీ నీడ ఏ ఆకారంలో ఉంటుంది?**
ఎ) చతురస్రం బి) దీర్ఘచతురస్రం
సి) వృత్తం డి) త్రిభుజం

**34. కింది వాటిలో ఏ వస్తువు నీడ దీర్ఘచతురస్ర ఆకారంలో ఉంటుంది?**
ఎ) గ్లాసు బి) బంతి
సి) పుస్తకం డి) అన్నీ

**35.**  **ను రెండు సమభాగాలుగా విభజించే రేఖలు ఎన్ని?**
ఎ) 0 బి) 1 సి) 2 డి) 4

**36. పొడవును కొలవడానికి ప్రామాణిక కొలత?**
ఎ) కిలోమీటరు బి) మీటరు
సి) సెంటీ మీటరు డి) మిల్లీమీటరు

**37. కింది వాటిలో సత్యమైనవి గుర్తించండి.**
1. అతి పొడవుగలవాటిని కొలవడానికి మనం మీటరు స్కేల్ గానీ టేపు గానీ ఉపయోగిస్తాం
2. అడుగు = 12 అంగుళాలు
3. ద్రవాల పరిమాణాన్ని కొలవడానికి ఉపయోగించే ప్రామాణిక కొలత లీటరు
ఎ. 1, 2, 3 బి. 1, 2
సి. 2, 3 డి. 1, 3

**38. కింది వాటిలో సత్యమైనవి గుర్తించండి.**
1. 784 సంఖ్యలో 8 స్థాన విలువ 81కి పూర్వసంఖ్య
2. 3000+400+20+5 అనే సంఖ్యలోని అంకెల మొత్తం 14
3. 562కు దగ్గరి వంద 60కి 10వ గుణిజం
ఎ) 1, 2, 3 బి) 1, 2
సి) 2, 3 డి) 1, 3

**39. 653 నుంచి ఎంత తీసేస్తే 268 వస్తుంది?**
ఎ) 921 బి) 653
సి) 385 డి) 285

**40. రెండు సంఖ్యల మొత్తం 453. వాటిలో ఒక సంఖ్య 285 అయితే రెండో సంఖ్యలోని అంకెల మొత్తం ఉత్తర సంఖ్య?**
ఎ) 169 బి) 168
సి) 16 డి) 15


**41. ఒక సంఖ్య, 5ల లబ్దం '0' అయితే ఆ సంఖ్య?**
ఎ) 0 బి) మొదటి పూర్ణాంకం
సి) సంకలన విలోమాన్ని కలిగిన పూర్ణాంకం
డి) అన్నీ

**42. కింది వాటిలో సరైనవి గుర్తించండి.**
1. త్రిభుజానికి గల అంచుల సంఖ్య 3
2. చతురస్రం శీర్షాల సంఖ్య 4
3. వృత్తం శీర్షాల సంఖ్య 1
4. 8ని సూచించే గణన చిహ్నాలు



ఎ) 1, 2, 3, 4 బి) 1, 2, 3
సి) 2, 3, 4 డి) 1, 2, 4

**43. సమ భాగాలుగా విభజించిన పటం?**



ఎ) బి) సి)
డి) ఏదీకాదు

**44. సంఖ్యలోని సహజ, స్థాన విలువలు ఒకే రకంగా ఉండే స్థానం?**
ఎ) ఒకట్లు బి) పదులు
సి) వందలు డి) ఏదీకాదు

**45. 9, 0, 5, 2, 3 అనే అంకెల్లో ఏర్పరచగల 5 అంకెలు ఉన్న సంఖ్యలు ఎన్ని?**
ఎ) 120 బి) 96
సి) 84 డి) 72

**46. కింది వాటిలో సరైనది గుర్తించండి.**
ఎ. ఒక సంఖ్యకు తరువాతి సంఖ్య రాయడానికి ఇచ్చిన సంఖ్యకు 1 కలపాలి
బి. 25630 తరువాతి సంఖ్య 25629
ఎ) (ఎ), (బి) లు సత్యం, (ఎ) (బి) కు సరైన వివరణ
బి) (ఎ), (బి) లు సత్యం, (బి) (ఎ) కు సరైన వివరణ
సి) (ఎ) సత్యం, (బి) అసత్యం, (ఎ) (బి) కు సరైన వివరణ
డి) (ఎ) సత్యం, (బి) అసత్యం, (బి) (ఎ) కు సరైన వివరణ

**47. నిత్య జీవితంలో ఏ సందర్భాల్లో సంఖ్యలను వినియోగిస్తాం?**
ఎ) మార్కెట్‌లో కూరగాయలు, పండ్ల బరువును లెక్కించడానికి
బి) మన ఇంటికి కావలసిన ఆహార పదార్థాలు, ఇతర ఖర్చులను లెక్కించడానికి
సి) స్నేహితులకు ఫోన్ చేయాలంటే చరవాణిలో అంకెలను ఉపయోగించడం
డి) పైవన్నీ

**48. భారతదేశం భూ సరిహద్దు పొడవు?**
ఎ) 15,200 కి.మీ.
బి) 15,200 మీటర్లు
సి) 1,52,000 కి.మీ.
డి) 1,52,000 మీటర్లు

**49. ఒక ప్రదర్శనశాలను నాలుగు రోజుల్లో వరుసగా 1826, 1493, 1630, 1863 మంది సందర్శించారు. ఈ సంఖ్యలను ఆరోహణ క్రమంలో అమరిస్తే మధ్యలో ఉండే సంఖ్యల మొత్తం?**
ఎ) 1630 బి) 1826
సి) 3456 డి) ఏదీకాదు

**50. ఒక నాలుగు అంకెల సంఖ్య ఉంటే పదుల స్థానంలోని అంకె.. ఒకట్ల స్థానంలోని అంకెకు రెట్టింపు. వందల స్థానంలోని అంకె.. పదుల స్థానంలోని అంకెకు రెట్టింపు. వేల స్థానంలోని అంకె.. వందల స్థానంలోని అంకెకు రెట్టింపు. అయితే అటువంటి సంఖ్యలు ఎన్ని?**
ఎ) 0 బి) 1 సి) 2 డి) 3

**51. కింది వాటిలో సరైనవి గుర్తించండి.**
ఎ. ఎడమ నుంచి కుడికి, కుడి నుంచి ఎడమకు చదివినా ఒకే విధంగా ఉండే ఈ సంఖ్యలను ద్విముఖ సంఖ్యలు అంటారు
బి. 1237321 ఒక ద్విముఖ సంఖ్య
ఎ) (ఎ), (బి) లు సత్యం, (ఎ) (బి) కు సరైన వివరణ
బి) (ఎ), (బి) లు సత్యం, (బి) (ఎ) కు సరైన వివరణ
సి) (ఎ) సత్యం (బి) అసత్యం, (ఎ) (బి) కు సరైన వివరణ
డి) (ఎ) అసత్యం (బి) సత్యం, బి ఎ కు సరైన వివరణ

**52. సంకలనాన్ని కింది పద్ధతుల్లో చేయవచ్చు?**
ఎ) అంచనా వేయడం
బి) విస్తరణ రూపంలో సంకలనం
సి) మనో సంకలనం
డి) అన్నీ

**53. 9467–4235= 5232 ఇక్కడ వియోగకం?**
ఎ) 9467 బి) 4235
సి) 5232 డి) ఏదీకాదు

**54. కింది వాటిలో సరైనది గుర్తించండి.**
ఎ. భేదం + వియోగకం = వియోగం
బి. వియోగం – భేదం = వియోగకం
ఎ) ఎ బి) బి
సి) ఎ, బి డి) ఏదీకాదు

**55. రామానాయుడు తన ఇటుకల బట్టీలో 8450 ఇటుకలను తయారు చేశాడు. కొన్ని ఇటుకలను అమ్మిన తరువాత 4852 ఇటుకలు మిగిలాయి. అతను అమ్మిన ఇటుకలు కనుగొనడానికి ఉపయోగించాల్సిన పరిక్రియ?**
ఎ) సంకలనం బి) వ్యవకలనం
సి) భాగహారం డి) గుణకారం

**56. కింది వాటిలో సరైనది గుర్తించండి.**
1. సంకలన వాక్యం నుంచి వ్యవకలన వాక్యాలు రాయగలం
2. మౌఖికంగా తీసివేయడానికి తీసేయాల్సిన సంఖ్యను పదులు, ఒకట్లుగా విడగొట్టాలి
3. 480–320=160 సంకలన వాక్యం 480 = 160+320
ఎ) ఎ, బి బి) ఎ, సి
సి) బి, సి డి) ఎ, బి, సి

**57. ఒక పాఠశాలల్లో పిల్లలు ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ. 8562 సేకరించగా, పాఠశాల సిబ్బంది పిల్లల కంటే రూ.2892 తక్కువ సొమ్మును సేకరించారు. అయితే మొత్తం సేకరించిన సొమ్ము?**
ఎ) 14232
బి) 8562+8562–2892
సి) 2x8562–2892
డి) అన్నీ

**58. దత్తాత్రేయ రామచంద్ర కాప్రేకర్ ఏ సంఖ్యలను కనుగొన్నారు?**
ఎ) హర్షద్ బి) సెల్ఫ్
సి) డెమ్లో డి) పైవన్నీ

**59. కింది వాటిలో సరైనవి గుర్తించండి.**
ఎ. ఒక వస్తువు కొన్న ధర కంటే అమ్మిన ధర ఎక్కువ అయితే లాభం వస్తుంది
బి. కీర్తి ఒక చరవాణిని రూ.8550లకు కొని దాన్ని రూ.8800కు అమ్మితే లాభం వస్తుంది
ఎ) ఎ, బి లు సత్యం, ఎ బి కు సరైన వివరణ
బి) ఎ, బి లు సత్యం, బి ఎ కు సరైన వివరణ
సి) ఎ సత్యం బి అసత్యం, ఎ బి కు సరైన వివరణ
డి) ఎ సత్యం బి అసత్యం, బి ఎ కు సరైన వివరణ

**60. కింది వాటిలో సరైనది గుర్తించండి.**
ఎ. రెండు సంఖ్యలను గుణించినప్పుడు, వాటి క్రమం మారినా లబ్దం మారదు
బి. 12x100 = 100x12
సి. స్థాల కృత్యముతో గుణకారం చేయవచ్చు
ఎ) ఎ, బి, సి బి) ఎ, బి
సి) బి, సి డి) ఎ, సి

**61. కింది వాటిలో సరైనవి గుర్తించండి.**
ఎ. ఒక సంఖ్యతో 1, 2, 3... లను గుణిస్తే వచ్చే ఫలితాలు ఈ సంఖ్య గుణిజాలు అవుతాయి
బి. ప్రతి సంఖ్య '1' గుణిజం అవుతుంది
సి. ఒక సంఖ్యకు పరిమితమైన గుణిజాలుంటాయి
డి. ప్రతి సంఖ్యకు అదే సంఖ్య ఒక గుణిజం అవుతుంది

**62. 120 అప్పడాలను ఒక్కొక్క ప్యాకెట్‌లో సమానంగా ఉంచితే కనిష్టంగా ఎన్ని ప్యాకెట్‌లు తయారు చేయవచ్చు. గరిష్టంగా ఒక్కో ప్యాకెట్‌లో 10 అప్పడాలు ఉండాలి?**
ఎ) 12 బి) 10
సి) 8 డి) 6

**63. కింది వాటిలో సరైనవి గుర్తించండి.**
1. (ఎ), (బి)లు x తో నిశ్శేషంగా భాగించవచ్చు. అయితే (ఎ)–(బి) కూడా x తో నిశ్శేషంగా భాగించవచ్చు.
2. 240, 176లు 16తో భాగించవచ్చు. వాటి భేదం కూడా 16తో భాగించవచ్చు.
ఎ) 1, 2 సత్యం
బి) 1, 2 అసత్యం
సి) 1 సత్యం, 2 అసత్యం
డి) 1 అసత్యం, 2 సత్యం

**64. 180ను 1, 2, 3, 4, 5, 6లతో నిశ్శేషంగా భాగించవచ్చు. అలాగే 180ను దేనితో నిశ్శేషంగా భాగించవచ్చు?**
ఎ) ఆ సంఖ్యల కసాగు
బి) ఆ సంఖ్యల గసాభా
సి) 80 డి) ఎ, బి

**65. ఒక బట్టల దుకాణం వాడు 886 టీ–షర్టులను ఒక్కో బాక్కులో 24 టీషర్టుల చొప్పున పేర్చితే ఎన్ని బాక్సులు తయారవుతాయి? ఎన్ని టీ షర్టులు మిగులుతాయి?**
ఎ) 36, 22 బి) 36, 20
సి) 38, 22 డి) 38, 20

**66. ఎబిసి అనే మూడంకెల సంఖ్య. దీన్ని 10తో భాగిస్తే వచ్చే భాగఫలం?**
ఎ) ఎ బి) ఎబి సి) బి డి) సి

**67. కింది వాటిలో సరైనవి గుర్తించండి.**
ఎ. ఒక మూడంకెల సంఖ్యను 100తో భాగించినప్పుడు వందల స్థానంలోని అంకె భాగఫలం అవుతుంది
బి. 989/100 భాగఫలం 89
ఎ) ఎ, బి లు సత్యం, ఎ బి కు సరైన వివరణ
బి) ఎ, బి లు సత్యం, బి ఎ కు సరైన వివరణ
సి) ఎ సత్యం బి అసత్యం, ఎ బి కు సరైన వివరణ
డి) ఎ సత్యం బి అసత్యం, బి ఎ కు సరైన వివరణ

**68. 14+26–27÷ 3X2 =?**
ఎ) 22 బి) 62
సి) 31 డి) 21

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 31. సి | 32. ఎ | 33. డి | 34. సి |
| 35. బి | 36. బి | 37. ఎ | 38. ఎ |
| 39. సి | 40. సి | 41.డి | 42.డి |
| 47. డి | 48. ఎ | 49. సి | 50. బి |
| 51. ఎ | 52. డి | 53. బి | 54. సి |
| 55. బి | 56. డి | 57. డి | 58. డి |
| 59. ఎ | 60. ఎ | 61. సి | 62. ఎ |
| 63. ఎ | 64. డి | 65. ఎ | 66. బి |
| 67. సి | 68. ఎ | | |

బీవీ రమణ, డైరెక్టర్,
ఏకేఆర్ స్టడీసర్కిల్,
వికారాబాద్

